# పరమాత్మ ప్రేమ నిస్వార్థ ప్రేమ ......19-12-83

ప్రేమ సాగరుడైన శివబాబా తన యొక్క స్నేహి పిల్లలతో మాట్లాడుతున్నారు:-

ఈరోజు స్నేహసాగరుడైన శివబాబా తన యొక్క స్నేహి పిల్లలను చూస్తున్నారు. అందరికీ ఒకే స్నేహం ఉంది. కానీ నెంబర్‌వారీ 1. స్నేహం చేసేవారు 2. స్నేహం నిలుపుకునే వారు 3. సదా స్నేహస్వరూపంగా అయ్యి స్నేహ సాగరంలో లీనం అయ్యేవారు, వారిని లవలీన పిల్లలు అంటారు. లవ్లీ మరియు లవలీనం రెండింటిలో తేడా ఉంది. బాబా వారిగా అవ్వటం అంటే స్నేహిగా లవలీనంగా అవ్వటం. మొత్తం కల్పంలో ఎప్పుడూ ఎవరి ద్వారా కూడా ఈ ఈశ్వరీయ స్నేహం మరియు పరమాత్మ ప్రేమ లభించదు. పరమాత్మ ప్రేమ అంటే నిస్వార్థ ప్రేమ, పరమాత్మ ప్రేమ ఈ శ్రేష్ట జన్మకి ఆధారం. పరమాత్మ ప్రేమ జన్మ జన్మల పిలుపుకి ప్రత్యక్షఫలం. పరమాత్మ ప్రేమ కొత్త జీవితాన్ని దానం చేస్తుంది. పరమాత్మ ప్రేమ లేకపోతే జీవితం నీరసంగా రసంలేని చెఱుకుగా ఉంటుంది. పరమాత్మ ప్రేమ తండ్రికి సమీపంగా తీసుకువచ్చే సాధనం. పరమాత్మ ప్రేమ బాప్‌దాదా యొక్క తోడుని అనుభవం చేయిస్తుంది. పరమాత్మ ప్రేమ శ్రమ నుండి విడిపించి సహజ మరియు సదా యోగిగా యోగయుక్త స్థితి యొక్క అనుభవం చేయిస్తుంది. పరమాత్మ ప్రేమ సహజంగానే మూడు గమ్యాలను దాటింపచేస్తుంది.

1. దేహాభిమానం యొక్క విస్మృతి 2. దేహం యొక్క సర్వ సంబంధాల విస్మృతి 3. దేహం యొక్క దైహిక ప్రపంచం యొక్క అల్పకాలిక ప్రాప్తి యొక్క ఆకర్షణమయ పదార్థాల ఆకర్షణ సహజంగా సమాప్తి అయిపోతుంది. త్యాగం చేయవలసిన పని లేదు. కానీ శ్రేష్ట సర్వ ప్రాప్తి యొక్క భాగ్యం స్వతహాగానే త్యాగం చేయిస్తుంది. ప్రభువు ప్రేమికులు అయిన పిల్లలు త్యాగం చేసారా లేక భాగ్యం పొందారా? ఏమి త్యాగం చేసారు? అనేక చిరుగులు ఉన్న వస్త్రాన్ని జడీభూతమైపోయిన పాత అంతిమ జన్మ యొక్క దేహాన్ని త్యాగం చేసారు. అది త్యాగమా! దానిని స్వయం నడిపించుకోవటంలోనే కష్టపడవలసి వస్తుంది. దానికి బదులుగా ఫరిస్తా రూపం ప్రకాశ ఆకారం లభిస్తుంది. దానిలో ఏ వ్యాధి ఉండదు. ఏ పాత స్వభావ సంస్కారం యొక్క అంశమూ ఉండదు. దేహం యొక్క బంధన ఏదీ ఉండదు. మనస్సు యొక్క చంచలత ఏదీ ఉండదు. బుద్ధి భ్రమించే అలవాటు ఉండదు. అటువంటి ఫరిస్తా స్వరూపం ప్రకాశమయ శరీరం లభిస్తున్నప్పుడు పాత శరీరం వదలటం వదిలినట్లు అయ్యిందా! తీసుకున్నది ఏమిటి మరియు ఇచ్చింది ఏమిటి? త్యాగమా లేక భాగ్యమా! అలాగే దేహం యొక్క స్వార్థ సంబంధీకులు సుఖశాంతిని దొంగిలించే వినాశి సంబంధీకులు, ఇప్పుడు సోదరులుగా ఉంటున్నారు. ఇప్పుడే స్వార్థానికి వశమయిపోయి శత్రువులుగా అయిపోతున్నారు. దు:ఖం మరియు మోసం చేసేవారిగా అయిపోతున్నారు. మోహం అనే తాళ్ళలో బంధించేవారు. ఇలా అనేక సంబంధాలను వదలి ఒకరితోనే సర్వ సుఖ సంబంధాలను పొందుతున్నారు. అంటే ఏమి త్యాగం చేసారు? తీసుకునేవారి సంబంధాన్ని వదిలేసారు. ఎందుకంటే ఆత్మలందరూ తీసుకుంటారు కానీ ఇవ్వరు. బాబా ఒక్కరే దాత యొక్క ప్రేమ ఇచ్చేవారు, తీసుకోవాలనే కోరిక ఉండదు. ఎంత ధర్మాత్మలైనా మహాత్మలైనా పుణ్యాత్మలైనా, గుప్తదానులు అయినా తీసుకుంటారు కానీ దాతగా ఉండరు. స్నేహం కూడా తీసుకోవాలనే కోరిక ఉంటుంది. బాబా అయితే సంపన్న సాగరుడు అందువలన ఆయన దాత.

Created by Universal Document Converter

పరమాత్మ ప్రేమే దాత యొక్క ప్రేమ. అందువలన వారికి ఇవ్వటం కాదు మనం తీసుకోవటమే అలాగే వినాశీ పదార్థాల యొక్క విషయభోగం అంటే విషం నిండిన భోగం. నాది నాది అనే భావనలో చిక్కింపచేసే వినాశీ పదార్థాలను భోగించి, భోగించి ఏమి అయిపోయారు? పంజరంలో పక్షిగా అయిపోయారు కదా. ఈ పదార్థాలు బికారీగా చేసేసాయి. వాటికి బదులు సర్వశ్రేష్టపదార్థాలను ఇస్తున్నారు అవి పదమాపతిగా తయారుచేస్తాయి. కోట్లు పొంది గుడ్డిగవ్వ వదలటం త్యాగం అయ్యిందా? పరమాత్మ ప్రేమ భాగ్యం ఇచ్చేది. త్యాగం స్వతహాగానే అవుతుంది. ఈవిధంగా సహజ సదా త్యాగులే శ్రేష్ట భాగ్యవంతులుగా అవుతారు.

ఒక్కొక్కసారి బాబా ముందు గారాభమైన పిల్లలు గారం చూపిస్తున్నారు. మేము ఇంత త్యాగం చేశాం. ఇంత వదిలాం అయినా కానీ ఇలా ఎందుకు జరుగుతుంది అని. బాప్‌దాదా నవ్వుతూ పిల్లలని అడుగుతున్నారు. వదిలినది ఏమిటి మరియు పొందినది ఏమిటి? దీని జాబితా తీయండి. ఎటువైపు బరువుగా ఉంటుంది. వదిలిన దాని వైపా లేక పొందిన దాని వైపా? ఈరోజు కాకపోతే రేపు వదలవలసిందే, కష్టంగా అయినా వదలవలసిందే. కానీ మీరు ముందే తెలివైనవారిగా అయ్యి ప్రాప్తి పొంది తర్వాత వదిలారు అంటే అది వదలటం అయ్యిందా? భాగ్యం యొక్క వర్ణన ముందు త్యాగం గుడ్డిగవ్వ లాంటిది భాగ్యం వజ్రం లాంటిది. అలా భావిస్తున్నారు కదా లేక చాలా త్యాగం చేశారా? చాలా వదిలారా? వదలేవారా లేక తీసుకునేవారా? ఎప్పుడైనా స్వప్నంలో అయినా కానీ ఇటువంటి సంకల్పం చేస్తే ఏమి అవుతుంది? నేను చేశాను, నేను వదిలాను అంటే మీ భాగ్యరేఖ చెరపటానికి నిమిత్తం అవుతారు. అందువలన స్వప్నంలో కూడా ఇటువంటి సంకల్పం చేయకూడదు.

ప్రభువు యొక్క ప్రేమ సదా సమర్పణ భావాన్ని స్వతహాగానే అనుభవం చేయిస్తుంది. సమర్పణ భావం బాబా సమానంగా తయారుచేస్తుంది. పరమాత్మ ప్రేమ సర్వ ఖజానాలకి తాళంచెవి. ఎందుకంటే ప్రేమ లేదా స్నేహానికి అధికారిగా తయారు చేస్తుంది. వినాశీ స్నేహం, దేహం యొక్క స్నేహం, రాజ్యభాగ్యాన్ని పోగొడుతుంది. వినాశీ స్నేహాన్ని కూడా రాజ్యభాగ్యం కంటే శ్రేష్టంగా భావిస్తారు. పరమాత్మ ప్రేమ పోగొట్టుకున్న రాజ్యభాగ్యాన్ని సదాకాలికంగా ప్రాప్తింపచేస్తుంది. డబల్ రాజ్యాధికారిగా తయారుచేస్తుంది. స్వరాజ్యం మరియు విశ్వరాజ్యం పొందుతారు. ఇటువంటి పరమాత్మ ప్రేమ పొందే విశేష ఆత్మలు ప్రేమించేవారిగా కాదు కానీ ప్రేమలో సదా లీనం అయ్యే లవలీన ఆత్మలుగా అవ్వండి. లీనం అయ్యేవారు సమానమైనవారు అలా అనుభవం చేసుకుంటున్నారు కదా!

క్రొత్త క్రొత్తవారు వచ్చారు అందువలన క్రొత్తవారు ముందుకి వెళ్ళటానికి కేవలం ఒకే విషయం ధ్యాస ఉంచుకోవాలి. సదా ప్రభు ప్రేమకి దాహంతో కాదు. ప్రభు ప్రేమకి పాత్రులుగా అవ్వండి. పాత్రులుగా అవ్వటమే సుపుత్రులుగా అవ్వటం. సహజమే కదా. ఇలా ముందుకి వెళ్ళండి. మంచిది.

ఈవిధంగా పాత్రుల నుండి సుపుత్రులుగా అయ్యే పిల్లలకి ప్రభు ప్రేమ యొక్క అధికారి ఆత్మలకి, ప్రభు ప్రేమ ద్వారా సర్వశ్రేష్ట భాగ్యం పొందే భాగ్యవాన్ ఆత్మలకు, సదా స్నేహ సాగరంలో లీనం అయిపోయే బాబా సమాన పిల్లలకు, సర్వప్రాప్తుల భండారాతో సంపన్న ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter